క్లుప్తంగా

విద్యార్థుల చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలి


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

తంగళ్లపల్లి: విద్యార్థులు రోజు చదివేలా ఉపాధ్యాయులు దృష్టిసారించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. గురువారం మండలంలోని మండెపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తోపాటు అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలో రికార్డులు పరిశీలించి చిన్నారులకు పౌష్టికాహారం అందించాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.. తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యాబోధన అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

సిరిసిల్ల అర్బన్ : కరీంనగర్‌లోని ఏఎంఆర్ ఉన్నతి కన్వెన్షన్ హాల్‌లో ఈనెల 29న నిర్వహించే మాదిగ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తెర దేవదాస్ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాదిగ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కన్నం రమేశ్, చిలుక దేవ శంకర్, సంజీవ్, మల్లేశం, నాంపల్లి, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి


మాట్లాడుతున్న ప్రతాప రామకృష్ణ

వేములవాడ: మూలవాగు బ్రిడ్జి నుంచి రాజన్న ఆలయం వరకు రోడ్డు విస్తరణ పనులను వేగంగా చేపట్టాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు ప్రతాప రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వేములవాడ గుడిరోడ్డు వందేళ్ల జ్ఞాపకాలకు చిరునామా అని గుర్తుచేశారు. దేవస్థానం అభివృద్ధి పనులు చేయకుండా, రాజన్న భక్తులకు కనీస వసతులు లేక ఇబ్బంది పడుతున్నారన్నా రు. భక్తులకు కనీస వసతులు కల్పించాలన్నారు.

పద్మశాలీ సంఘం ఎన్నికలకు తేదీలు ఖరారు

సిరిసిల్లకల్చరల్: గరిష్ట సంఖ్యలో పద్మశాలీ సామాజిక వర్గానికి చోటున్న జిల్లా కేంద్రంలో త్వరలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభంకానుంది. ప్రధాన సంఘంతో పాటు అనుబంధ విభాగాలైన యువజన, మహిళా విభాగాలకు సంబంధించిన ఎన్నికల ప్రక్రియకు సైతం తేదీలు దాదాపు ఖరారయ్యాయి. జులై 27న పద్మశాలీ సంఘానికి, ఆగస్టు 10న యువజన సంఘం, ఆగస్టు 17న పద్మశాలీ మహిళా సంఘానికి ఎన్నికలు నిర్వహించనున్నట్లు పట్టణ శాఖ ప్రస్తుత అధ్యక్షుడు గోలి వెంకటరమణ తెలిపారు. ప్రధాన సంఘంలో సుమారు 9,800, మహిళా సంఘంలో దాదాపు 9,400 సభ్యత్వాలు ఉండగా యువజన సంఘంలో 2,700 వరకు సభ్యులున్నారు. ఇటీవల ఆయా సంఘాలకు సంబంధించి సభ్యత్వాలు సేకరించారు. కాగా ఎన్నికల నిర్వహణ బాధ్యతలు ఈసారి కూడా పద్మశాలీ అఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ చేపడుతున్నట్లు సమాచారం.

ఎంఈవోకు ఫిర్యాదు



వేములవాడఅర్బన్: పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల ఫీజుల వివరాలను తల్లిదండ్రులకు తెలిసేలా బోర్డులుఏ ఏర్పాటు చేయాలని వేములవాడ బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకుడు అనిల్ అన్నారు. వేములవాడ మండల విద్యాధికారి బన్నాజీకి గురువారం ఆయన వినతిపత్రం అందజేశారు. ప్రైవేట్ పాఠశాలలు పుస్తకాలు, నోట్‌బుక్స్ పేరుతో పెద్దమొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ దోచుకుంటున్నాయన్నారు. ఇక్కడ నాయకులు దిలీప్,శివ, పర్వేజ్ తదితరులున్నారు.

కార్యవర్గం ఎన్నిక

బోయినపల్లి: కరీంనగర్ ఉమ్మడి జిల్లా డ్రోన్ యూనియన్ కార్యవర్గం ఎన్నుకున్నట్లు సంఘ నాయకులు తెలిపారు అధ్యక్షుడిగా విక్కుర్తి ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా దాన వేణు, రాసూరి అశోక్, ఎం నవీన్, మహేశ్ రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చిందం శశి, కోశాధికారిగా భూపేందర్ రెడ్డి, కార్యదర్శిగా రామిరెడ్డి, డైరెక్టర్లుగా శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, అజయ్, మోహన్, బండి నరేశ్, భీమ రమేశ్ ,మహేందర్, శ్రీనివాస్, శ్రీనివాస్, మహేందర్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు.

రోడ్డు నిర్మాణానికి మోక్షం


మంగళ్లపల్లిలో జరుగుతున్న రోడ్డు పనులు


గ్రామంలో నిర్మించిన సీసీరోడ్డు

- ఏళ్లుగా రోడ్డు సౌకర్యం లేక ఇక్కట్లు
- నిధులు మంజూరు.. పనులు ప్రారంభం
- హర్షం వ్యక్తంచేస్తున్న మంగళ్లపల్లి గ్రామస్తులు

కోనరావుపేట: మండలంలోని చివరి గ్రామం మంగళ్లపల్లి. ఈ గ్రామానికి కోనరావుపేట కంటే వేములవాడ దగ్గరగా ఉంటుంది. ఆ గ్రామం నుంచి మండలకేంద్రానికి రావాలంటే సుద్దాల గ్రామం మీదుగా రావాలి. కానీ సుద్దాల గ్రామానికి రావాలంటే సుమారు 1500 మీటర్ల దూరం మట్టిరోడ్డు మీదుగా ప్రయాణించాలి. వర్షాకాలంలో బురద, మిగతా వేళల్లో దుమ్ముతో గ్రామప్రజలు ఇబ్బంది పడేవారు. ప్రస్తుతం రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరై పనులు ప్రారంభంకావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

30 ఏళ్లుగా ఇబ్బందులు

కోనరావుపేట మండలం మంగళ్లపల్లి గ్రామస్తులు రోడ్డు సౌకర్యం సరిగా లేక గత 30 ఏళ్లగా ఇబ్బంది పడుతున్నారు. తమ గ్రామానికి రోడ్డు నిర్మాణం చేపట్టాలని గత పాలకులను పలుసార్లు విన్నవించినా పట్టించుకోలేదు. దీంతో విసిగిపోయి గ్రామస్తులు మంగళ్లపల్లి గ్రామం నుంచి కలెక్టరేట్ వరకు పాదయాత్ర నిర్వహించారు.

రూ. కోటి 30 లక్షలు మంజూరు

ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గెలిచిన అనంతరం గ్రామస్తులు వెళ్లి రోడ్డు సమస్యపై ఆయన వివరించారు. దీనికి స్పందించిన ఆది శ్రీనివాస్ రూ. కోటి 30 లక్షలు మంజూరు చేయించారు. నిధులు మంజూరు అయి ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. రహదారి పనుల్లో భాగంగా గ్రామంలో సీసీరోడ్డు నిర్మించారు. సుద్దాల క్రాస్‌రోడ్డు వరకు తారురోడ్డు పనులు జరుగుతున్నాయి.

ఏళ్లుగా ఇబ్బంది పడ్డాం



కోనరావుపేట మండలంలో చివరి గ్రామమైన మంగళ్లపల్లి గ్రామానికి సరైన రహదారి లేక 30 ఏళ్లుగా ఇబ్బంది పడ్డాం. సిరిసిల్ల, కోనరావుపేట, వేములవాడ తదితర ప్రాంతాలకు వెళ్లాలంటే తిప్పలు పడేది. వృద్ధులు, వికలాంగులు, చిన్నారులు ఆస్పత్రులకు, ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే అవస్థలు పడేవారు. ప్రస్తుతం రోడ్డు నిర్మాణం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

– బాదవేణి బాలరాజు, మంగళ్లపల్లి

ఆనందంగా ఉంది



మంగళ్లపల్లి గ్రామానికి ఇంతకాలం రోడ్డు సౌకర్యం సరిగా లేదు. పక్కనే ఉన్న లింగంపెల్లి వరకు తారు రోడ్డున్నా మా గ్రామానికి లేదు. అధికారాలు, ప్రజాప్రతినిధులను రోడ్డు సౌకర్యం కల్పించాలని పలుసార్లు వినతిపత్రాలు ఇచ్చాం. ప్రస్తుతం రోడ్డు నిర్మాణం జరుగుతుండటంతో ఏళ్లనాటి గ్రామస్తుల కల నెరవేరబోతోంది. ఆనందంగా ఉంది.

– బాదినేని శేఖర్, మంగళ్లపల్లి

రైతులకు స్టార్టర్‌లపై అవగాహన కల్పించాలి


మాట్లాడుతున్న కంపెనీ ప్రతినిధులు

సిరిసిల్ల: ఐఎస్ఐ మార్క్ కలిగిన నాణ్యమైన స్టార్టర్లను వినియోగించేలా రైతులకు అవగాహన కల్పించాలని ఎల్‌కే కంపెనీ మార్కెటింగ్ ఇన్‌చార్జి అక్షయ కోరారు. సిరిసిల్ల ఆర్యవైశ్య సంఘంలో గురువారం మెకానిక్‌లతో సమావేశం నిర్వహించారు. అక్షయ మాట్లాడుతూ నాసిరకం స్టార్టర్లు వాడితే వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు జరుగుతాయన్నారు. నాణ్యమైన కంపెనీ స్టార్టర్లు వాడేలా రైతులకు మెకానిక్‌లు అవగాహన కల్పించాలని వివరించారు. బ్రాండెడ్ కంపెనీల పేర్లలో చిన్న చిన్న అక్షరాలను తప్పుగా చూపుతూ నాసిరకం కంపెనీలు, పెద్ద కంపెనీల పేర్లను వాడుకుంటాయన్నారు. ఆ తప్పులను రైతులు గుర్తించేలా మెకానిక్‌లే చైతన్యపరచాలని కోరారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు సత్యనారాయణ, మారుతి, స్థానిక డీలర్ తడకమండ్ల శ్రీనివాస్, సీనియర్ మెకానిక్‌లు చింతోజు సత్యనారాయణ, రవి, పురుషోత్తమ్, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

సిరిసిల్ల టౌన్: కేంద్ర కార్మికశాఖ ఆధ్వర్యంలో బీడీ కార్మిక కుటుంబాల విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించనున్నట్లు సిరిసిల్ల బీడీ కార్మిక ఆస్పత్రి సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. 2025–26 సంవత్సరానికి 1 నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులు ఆగస్టు 31లోపు, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, ప్రొఫెషనల్ కోర్సులు చదివే విద్యార్థులు అక్టోబర్ 31లోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

గ్రామగ్రామాన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు


పాల్గొన్న జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు

సిరిసిల్లటౌన్: ప్రతి గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను నిర్వహిస్తున్నట్లు జిల్లా సమితి జిల్లా ఇన్‌చార్జి పుట్ట రవి పేర్కొన్నారు. గురువారం పట్టణంలో నిర్వహించిన జిల్లాస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. జూలై 7న అన్ని మండలాల్లో ఆయా ఇన్‌చార్జిల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. నాయకులు ఆవునూరు ప్రభాకర్, కానాపురం లక్ష్మన్, భిక్షపతి, రాజు, లచ్చన్న, చంద్రమౌళి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం


ముస్తాబాద్: ఆవునూర్‌లో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట: రైతులను రాజుగా చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం రైతు భరోసా నిధులు ఖాతాల్లో జమ చేసినట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి అన్నారు. మండలంలోని రాచర్లగొల్లపల్లి బస్టాండ్‌లో రైతు భరోసా సంబరాలు నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం క్షీరాభిషేకం చేశారు. రైతులకు గతంలోనే రూ. 2లక్షల వరకు రుణమాఫీ చేసినట్లు తెలిపారు. పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు చేపూరి రాజేశం, సాహెబ్, వంగ గిరిధర్‌రెడ్డి, మర్రి శ్రీనివాస్‌రెడ్డి, రాజేందర్, నారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి, రెతులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: మండలంలోని ఆవునూర్, తెర్లుమద్ది గ్రామాల్లో రైతు భరోసా సంబరాలు నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల్‌కార్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేస్తోందన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, సారగొండ రాంరెడ్డి, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: రైతు భరోసా పథకం కింద వానాకాలం పెట్టుబడి సాయాన్ని ప్రభుత్వం రైతులకు పంపిణీ చేసిన సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు లింగన్నపేటలో రైతులతో కలిసి సంబురాలు నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్, జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు, యూత్ మండల అధ్యక్షుడు గంగి స్వామి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• మంత్రి వివేక్‌ను కలిసిన నాయకులు

సిరిసిల్లటౌన్: మంత్రి వివేక్ వెంకటస్వామిని గురువారం వివిధ పార్టీల నేతలు కలిశారు. హైదరాబాద్‌లో ఆయనను కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బొలుమల శంకర్, సిరిసిల్ల మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రాగుల జగన్, మాల మహానాడు జాతీయ కార్యదర్శి రాగుల రాములు,అన్ని పార్టీల నాయకులున్నారు.

• మహాధర్నాకు తరలిన బీఆర్ఎస్ నాయకులు



ఇల్లంతకుంట: మానకొండూర్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన మహాధర్నాకు బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. ధర్నాకు తరలివెళ్లిన వారిలో మాజీ జెడ్పీటీసీ సిద్దం వేణు, పార్టీ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, మీసరగండ్ల అనిల్ కుమార్, సలీం, తదితరులు పాల్గొన్నారు.

• చర్యలు తీసుకోవాలి

సిరిసిల్లటౌన్: జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని ఏఐటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుర్ర రాకేష్ డిమాండ్ చేశారు. విద్యానగర్‌లో ఓ కార్పొరేట్ పాఠశాల ఆధ్వర్యంలో విక్రయిస్తున్న పుస్తకాలు, యూనిఫామ్స్ తదితర వస్తువుల షాప్‌ను విద్యాశాఖాధికారులకు సమాచారం ఇచ్చి సీజ్ చేయించారు. విద్యను వ్యాపారం చేస్తూ కోట్లు గడిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు మంద అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

• లండన్‌లో కూచిపూడి నృత్య ప్రదర్శన

వేములవాడ: లండన్‌లోని కై వల్య అకాడమీ ఆఫ్ ఆర్ట్ అండ్ కల్చర్ సంస్థ మొదటి వార్షికోత్సవం రగ్బీ సిటీలోని కార్క్‌నస్ థియేటర్‌లో సాంప్రదాయబద్ధంగా గా భారతీయులు కూచిపూడి నృత్య ప్రదర్శనలిచ్చారు. కార్యక్రమంలో లెమ్మిగ్టన్, మేయర్ రగ్గి సింగ్, కౌన్సిలర్ శ్రీరామ్, హేమ ఎల్లాప్రగడ విద్యార్థులకు సర్టిఫికెట్, జ్ఞాపికలు అందించారు. డాక్టర్ సురేశ్ గురిజాల, కామాక్షి కౌన్సిలర్ ప్రభాకర్, రమ్య నంబియార్ పాల్గొన్నారు.

• కార్మిక చట్టాలను కాపాడాలి

ముస్తాబాద్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాల రద్దుకు చేస్తున్న కుట్రలకు నిరసనగా సమ్మెలోకి వెళ్తున్నట్లు పంచాయతీ కార్మికులు ఎంపీడీవో బీరయ్యకు గురువారం నోటీస్ అందజేశారు. సీఐటీయూ మండల అధ్యక్షుడు లోకిని శ్రీనివాస్ మాట్లాడుతూ.. చట్ట వ్యతిరేకమైన నాలుగు కార్మిక చట్టాలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీలకు నిధులు కేటాయించి, కార్మికుల కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలన్నారు. హక్కుల సాధన కోసం జూలై 9 నుంచి సమ్మెకు వెళ్తున్నామన్నారు. నాయకులు పల్లాటి బాబు, లక్ష్మి, రమేశ్, లక్ష్మణ్, పోషమల్లయ్య, తదితరులున్నారు.

• అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు

ఎల్లారెడ్డిపేట: ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలించే వారిపై చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ సుజాత అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో మాట్లాడుతూ..నిబంధనల మేరకు ఇసుక తరలింపుకు అనుమతులు ఇస్తున్నామని ఇసుక అనుమతి విషయంలో పూర్తిస్థాయిలో విచారణ జరుపుతామన్నారు. అనుమతులు లేకుండా ఇసుక, మట్టిని తరలిస్తే వాహనాలను సీజ్ చేయడంతోపాటు వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.

కార్మిక హక్కులు పరిరక్షిద్దాం

సిరిసిల్లటౌన్: కార్మిక హక్కులను పరిరక్షిద్దామని కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. సిరిసిల్లలోని కార్మిక భవనంలో గురువారం నిర్వహించిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సన్నాహక సమావేశంలో వక్తలు మాట్లాడారు. ఎన్నో పోరాటాలు జరిపి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్రమోదీ సర్కారు 29 చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి విదేశీ పెట్టుబడులకు ఊతమిస్తుందన్నారు. బడా పారిశ్రామికవేత్తలను అనుకూలంగా చట్టాలను మారుస్తూ కార్మికుల హక్కులను పూర్తిగా అణచివేసే చర్యలకు దిగిందన్నారు. జూలై 9న చేపడుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మికలోకం, అన్నివర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజ్జ వేణు, ప్రధాన కార్యదర్శి కదారి రాములు, నాయకులు మీసం లక్ష్మణ్, కోడం రమణ, గణేశ్, పోరండ్ల రమేశ్, సోమిశెట్టి దశరథం, జిందం ప్రసాద్, ఆకులు రాములు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లగొల్లపల్లిలో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని, లోవోల్టేజీ విద్యుత్ సరఫరాపై చర్యలు తీసుకోవాలని రైతులు సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, ఏఈఈ పృథ్వీధర్ గౌడ్‌ను కోరారు. గురువారం సెస్ కార్యాలయంలో డైరెక్టర్‌తో పాటు అధికారులకు వినతిపత్రం అందజేశారు. లైన్ ఇన్‌స్పెక్టర్ రమేశ్, సిబ్బంది ఉన్నారు.

ఎంపీడీవో సమావేశం



వీర్నపల్లి: మండలకేంద్రంలోని రైతు వేదికలో మేట్లు, క్షేత్ర సహాయకులు, పంచాయతీ కార్యదర్శులు, సాంకేతిక సహాయకులకు ఉపాధి హామీ పనులు, వన మహోత్సవ కార్యక్రమం, ఇందిరమ్మ ఇళ్ల ప్రగతిపై గురువారం ఎంపీడీవో వాజీద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ఉపాధిహామీ పనులు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను రోజూ పర్యటించాలన్నారు. ఏపీవో శ్రీహరి, ఏపీఎం నర్సయ్య, సీసీలు, తదితరులు పాల్గొన్నారు.



ముస్తాబాద్: మండలకేంద్రంలోని పోతుగల్ రోడ్డులో గ్రంథాలయం వెనుక వీధి మురికికూపంగా మారింది. ఐదేళ్లుగా ఇక్కడ ఇళ్లు నిర్మించుకున్నా పంచాయతీ అధికారులు మురుగు కాల్వలు నిర్మించలేదు. దీంతో మురుగు నీరంతా ఇలా రోడ్లపై పారుతోంది. ఖాళీ ప్లాట్లలోకి వెళ్లడంతో వాటి యజమానులు ఇబ్బంది పడుతున్నారు. దుర్గంధంతో రోగాలబారిన పడుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. గ్రంథాలయం వరకు డ్రైనేజీ నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
రమేశ్, ఈవో, ముస్తాబాద్, సెల్‌నెంబర్ : 9866964956

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

వారంలో రెండుసార్లు ఇసుకకు అనుమతి ఇవ్వండి


కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాను సన్మానిస్తున్న బీజేపీ పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్

సిరిసిల్లఅర్బన్: కలెక్టర్ బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తయిన సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ గురువారం కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝాను సన్మానించారు. అనంతరం మానేరువాగు నుంచి ఇసుకను స్థానిక అవసరాల కోసం వారంలో రెండు రోజులు అనుమతులు ఇవ్వాలని కోరారు. స్థానిక ట్రాక్టర్ యజమానులు ఇష్టానుసారంగా ఒక ట్రాక్టర్ ట్రిప్పునకు రూ.4వేల నుంచి రూ.5వేలు వసూలు చేస్తున్నారన్నారు. స్థానిక అవసరాలకు వారంలో రెండు రోజులు ఇసుక వేబిల్లులకు అనుమతి ఇవ్వాలని కోరారు.

యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు


గంభీరావుపేట: డిగ్రీ కళాశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

వేములవాడఅర్బన్: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శంకర్ అన్నారు. గురువారం వేములవాడ మండలం అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యువత మత్తు బారినపడి వారి విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. వైస్ ప్రిన్సిపాల్ లావణ్య, కరుణ, శ్రీధర్‌రావు, తదితరులు ఉన్నారు.

గంభీరావుపేట: మండలకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాలతో పాటు పలు ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం మాదక ద్రవ్యాల నివారణపై ప్రతిజ్ఞ చేశారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయలక్ష్మీ, వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్, అధ్యాపకులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: డ్రగ్స్ నిర్మూలనలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ అన్నారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాలపై ప్రిన్సిపాల్ అవగాహన కల్పించారు. డ్రగ్స్ మహమ్మారి నిర్మూలనకు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అధ్యాపకులు మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, కవిత, నీరటి విష్ణుప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మాదకద్రవ్యాల నివారణ వారోత్సవాల్లో భాగంగా జిల్లాస్థాయిలో నిర్వహించిన వివిధ పోటీల్లో ఇల్లంతకుంట మండల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఎస్పీ మహేశ్ బీ గీతే, చేతులమీదుగా బహుమతులు అందుకున్నారు. ఇల్లంతకుంట హైస్కూల్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్న అనూష మండలస్థాయిలో ప్రథమ, వాణి నికేతన్ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థి జి. హారిక, కేరళ మోడల్ పాఠశాలలో పదో తరగతి చదివే సాయి శరణ్య ప్రథమ బహుమతులు అందుకున్నారు.

ఆవునూర్ గొప్పతనాన్ని చాటాలి

- కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత డాక్టర్ నలిమెల భాస్కర్


మాట్లాడుతున్న నలిమెల భాస్కర్

ముస్తాబాద్: సాహిత్యం, కళలు సేవారంగాల్లో పేరు ప్రఖ్యాతలున్న ఆవునూర్ పేరును నేటితరం విద్యార్థులు నిలబెట్టాలని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ నలిమెల భాస్కర్ అన్నారు. మండలంలోని ఆవునూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలను భాస్కర్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలోనే మొదటి కథను రాసిన వేణుగోపాలరావుతో పాటు ఏడో తరగతి పాఠ్యాంశంలో ఉన్న ఆచి వెంకటశాస్త్రి కవిత్వం, కథ రాసిన రు ఆవునూర్ గ్రామస్తులు కావడం అభినందనీయమన్నారు. వీరితోపాటు ఎంతోమంది ఆవునూర్ గ్రామస్తులు పలురంగాల్లో రాణించి తమ ప్రతిభ చాటారన్నారు. అలాగే విద్యార్థులు చదువును నిర్లక్ష్యం చేయవద్దన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మద్దికుంట లక్ష్మణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దూప, దీప అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

రుద్రంగి: దూప, దీప అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని జిల్లా గౌరవ అధ్యక్షుడు మారగంటి కొండమాచార్యులు, జిల్లా అధ్యక్షుడు రాచర్ల పార్థసారథి శర్మ, ప్రధాన కార్యదర్శి పరంకుశం రమేశ్, కోశాధికారి వెంకటరమణాచార్యులు, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు మాధవాచారి కోరారు. రుద్రంగి, చందుర్తి మడలాల అధ్యక్షులు కందాలై వెంకటరమణాచార్యుల ఆధ్వర్యంలో దూప, దీప నైవేద్య అర్చకుల సమావేశం రుద్రంగిలోని అయ్యప్పస్వామి ఆలయంలో గురువారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ దూప, దీప నైవేద్య అర్చకులకు మూడు, నాలుగు నెలలుగా వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉపాధ్యక్షులు బిట్కూరి గోపాలాచార్యులు, వర్కింగ్ ప్రెసిడెంట్, గుంగ్లళ్ల రవికుమార్, ప్రచార కార్యదర్శులు చర్లపల్లి సీతారామ శర్మ, కన్వీనర్ నవీన్, పారుగంటి ఆంజనేయశర్మ, పంచరత్నాల మురళి తదితరులు పాల్గొన్నారు.

కారు బోల్తా.. దంపతులకు గాయాలు

ఎల్లారెడ్డిపేట:రాచర్లగొల్లపల్లి శివారులో గురువారం కారుబోల్తా పడ్డ సంఘటనలో దంపతులు గాయపడ్డారు. కామారెడ్డి జిల్లా నర్సంపల్లికి చెందిన మామిడి రమేశ్ తన భార్యతో కలిసి సిరిసిల్లకు వెళ్తుండగా.. గొల్లపల్లి వద్ద కారు డివైడర్‌ను ఢీకొట్టింది. కారు రెండు పల్టీలు కొట్టగా.. అందులో ఉన్న దంపతులు గాయాలతో బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థ టలానికి చేరుకుని కారులో ఇరుక్కుపోయిన ఇద్దరిని బయటకు తీసి మండల కేంద్రంలోని ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మద్యంతాగి వాహనాలు నడిపితే చర్యలు

వీర్నపల్లి: మద్యంతాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఎస్సై ఎల్లయ్యగౌడ్ అన్నారు. గురువారం మండలకేంద్రంలో వాహనాల తనిఖీ, డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మద్యంతాగి వాహనాలు నడపొద్దని, వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు.